ఆంధ్రజ్యోతి
15-7-2011





జనరంజక
పాలనకు
చక్కటి సలహా

ప్రజావాణి
ఫిర్యాదులపై
ఎస్ఎంఎస్
సమాచారం

# సలహా కొట్టు. బహుమతి పట్టు

**ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలనే భాగస్వాములను చేసి వారి నుంచి చక్కటి సూచనలు స్వీకరించాలని కలెక్టరు అనిల్‌కుమార్ భావిస్తున్నారు. మంచి సలహాలు అందించే పౌరులకు నగదు పురస్కారాలు... ఉత్తమ సూచనలు అందించే ఉద్యోగులను సత్కరించనున్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదుల పురోగతికి ఎస్ఎంఎస్ పద్ధతిని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.**

- ఉత్తమ సలహాలకు నగదు బహుమతులు
- ఉద్యోగుల సూచనలకు సత్కారాలు
- జిల్లా కలెక్టర్ అనిల్‌కుమార్

- జిల్లాలో పరిపాలన మెరుగుపర్చడానికి... సమస్యల పరిష్కారానికి సంబంధించి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చి పాలన జనరంజకంగా సాగేందుకు దోహదపడే ప్రజలకు నగదు పురస్కారాలు, ఉద్యోగులకు సత్కారాలు చేస్తామని కలెక్టరు అనిల్‌కుమార్ ప్రకటించారు.
- వారం వారం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణికి ఎంతోమంది ప్రజానీకం వ్యయప్రయాసలకు ఓర్చి వస్తున్నారు. వారికి సంబంధిన ఫిర్యాదు తర్వాత అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలియపర్చడానికి కలెక్టరు కొత్త విధానం ప్రవేశపెట్టారు. ఫిర్యాదు నెంబరు తెలియపరుస్తూ ఎస్ఎంఎస్ ఇస్తే ఆ ఫిర్యాదుపై ఏమి చర్య తీసుకున్నారో అధికారులు తెలియపరుస్తారు.

**కడప, జూలై 14 (ఆన్‌లైన్ దేవునికడప) :**

జిల్లాలో పరిపాలన మెరుగుకు ప్రజలు తమ సలహాలు, సూచనలు తెలపాలని కలెక్టర్ అనిల్‌కుమార్ కోరారు. ప్రజలు చేసే సూచనలు, సలహాలు పరిశీలించి పరిపాలన మెరుగుకు దోహదపడే వాటిని పరిగణలోకి తీసుకొంటామన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద 1500, 1000, 500 రూపాయల చొప్పున జాతీయ పర్వదినాన అందజేస్తూ సత్కరిస్తామని కలెక్టరు వివరించారు. సూచనలు, సలహాలు పరిశీలించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షులుగా ఏజేసీ, జడ్పీ సీఈవోలు సలహాలు, సూచనలు పరిశీలించి విజేతలను ప్రకటిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సలహాలు, సూచనలు చేసే

మిగతా 2లో

# సలహా కొట్టు... బహుమతి ప

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగులను కూడా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో జా
పర్వదినాన సత్కరించనున్నట్లు తెలిపారు. ఉత్తమ సలహాలు, సూచనలు
ఉద్యోగులు, ప్రజలు ఈ నెల 31లోగా పోస్టుద్వారా కానీ, కార్యాలయపు ప
ళ్లో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టర్ కార్యాలయం అనే చిరునామాకు పం
న్నారు.

**ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజావాణి పరిష్కారాలు**

ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేశాం... వాటి పరిష్కారం కోసం రోజుల తర
కార్యాలయాల చుట్టూ తిరగకుండా జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారానికి
ఎంఎస్ పద్ధతి ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టారు. అర్జీదారులు
నెంబర్ తెలుపుతూ పి. అని స్పేస్ ఇచ్చి 9490031668 ఎస్ఎంఎస్ చేయ
అప్పుడు ఫిర్యాదుల పరిష్కార వివరాలు తెలియపరుస్తామని కలెక్టర్ పే
న్నారు. ఉదాహరణకు ఫిర్యాదు నెంబర్ 48 అయితే.. పి.... స్పేస్ ఇచ్చి
ఫిర్యాదు నెంబర్‌ను 9490031668 ఫోన్‌కు ఎస్ఎంఎస్ చేయాలి. ఫిర్యా
దారులు సెలవు దినాల్లోనైనా 24 గంటల పాటు ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని విని
గించుకోవాలని కలెక్టర్ కోరారు.